# పోయిన పన్నీరు బుడ్డి




శోభనం గదిలో ఉంచిన పన్నీరుబుడ్డి మాయమైంది.
అన్నపూర్ణమ్మగారి అనుమానం......?

'రాఘవమ్మ పెళ్లికి మూడు రోజులు ముందుగా వచ్చి కూర్చున్నా రవ్వంత వస్తువు పోగొట్టుకోలేదు చూశారా' అంటోంది సగర్వంగా అన్ని వస్తువులూ సర్దుకుంటున్న అన్నపూర్ణమ్మ ఆయన గారితో.

'చాల్లేవే సంబరం, ఇల్లలకగానే పండుగైందా సరంజామా యావత్తు సర్దుకుని స్వగృహం చేరేక అందుగాని ఆ మాట' అన్నారు నాయుడుగారు.

'ఆ....మీరెప్పుడూ యింతే ఇంకా ఏమున్నాయని. ఆ బొట్టు భరిణ, గంధపుగిన్నె అవి లెదర్ బాగ్‌లో సర్దేస్తే తిన్నగా ఇంటిముఖం పట్టచ్చు'. బిగ్గరగా 'అమ్మాయి! ఆ చివరిగదిలోవున్న ట్రే ఇలా పట్రా' అంది ప్రమిల నుద్దేశిస్తూ.

రావుబహద్దుర్ రామచంద్రరావునాయుడుగారు విజయవాడలో పెద్ద పొగాకు వ్యాపారస్తులు. ఇద్దరే యిద్దరమ్మాయిలు. నిర్మల, ప్రమిల. వియ్యాల వారికి సరియైన విడిది దొరకనందున విశాలమైన స్వగృహం వదులుకొని కమ్మ హాస్టల్లో అతి వైభవంగా పెళ్లి జరిపించారు. మూడు రోజులు ముందుగానే పెళ్లివారు తరలివచ్చారు. ఏవిధమైన లోటుబాట్లు లేకుండా సనాతన, అధునాతనాచారాలు లాంఛనయుక్తంగా జరిపించి, మెప్పించి, మురిపించి పంపారు పెళ్ళివార్ని. ఇక నాయుడుగారు కుటుంబసమేతంగా గృహోన్ముఖులయ్యారు.

'ఇదుగో నమ్మా ట్రే పన్నీరుబుడ్డీ దాచేశావా' అంటూ పరుగు పరుగున వచ్చింది పదేళ్ల ప్రమిల.

'ఓసి నీ మచ్చమాసిపోను తెలిపి తెల్లారినట్టేవుంది ఇప్పుడేగా లోపల పెట్టేద్దామని నిన్ను తెమ్మంది. నలుసా నాణ్యమా కనపడకపోవడానికి అక్కడే బాగా వెతుకు' అంటూ వక్కపెట్టున గబగబావెళ్ళి తానూ వెతుకనారంభించింది. అందరూ కలిసి గది గదీ, మూలమూలా, సందు సందూ, పెట్టె పెట్టె గాలించి వదిలిపెట్టారు ప్రతీ సామాను తీసిందేతీసి, సర్దిందే సర్ది, చూచిందే చూడ్డం మొదలుబెట్టారు నిష్ప్రయోజనమైంది పాలిపోయిన ముఖంతో తప్పిపోయిన పసిబిడ్డ తల్లిలా ఇల్లు చేరుకున్నారు. ఇల్లంతా నిశ్శబ్ద మావరించినా మస్తిష్కంలో కల్లోలాలు మసులుతూనే ఉన్నవి.

ఏ ముప్పై తులాల వెండైనా ఉండివుంటుంది. సరిక్రొత్తది. మెరుపైనా తగ్గలేదు. ముచ్చటైన మదగజం తొండం ద్వారా జలాలు కురుస్తున్నట్లుంటుంది. పన్నీటిజల్లు తల్చుకు తల్చుకు కుమిలిపోయింది అన్నపూర్ణమ్మ. కట్టలుతెంచుకు ప్రవ

హిందే వీరులా పోరింటి వార్త. పివరద్దు పెట్టి నలరు. నాయుడుగారింట్లో పన్నీరుబుడ్డి పోయిం దంటే పోయిందన్నారు.

అంతటా గుస గుసలు అలుముకు పోయినయి. నలుగురైదుగురు కలిసి ఒక ఇంట్లోజేరి నవ్వు కునేవాళ్లు కొందరు, అదేంటమ్మా అంత అజాగ్రత్త. ఒకళ్ల వస్తువు తీసుకున్నప్పుడైనా జాగ్రత్తగా నుండక్కరలే అని నీతులు పల్కేవారు కొందరు. కానీకి కరువైనట్లు బదులు పుచ్చుకోక పోతే బజారునుండి పెళ్లి సామాన్లతోపాటు ఒకటి కొని తెప్పించుకో కూడదు, అని సలహాలు చెప్పే వాళ్లు మరికొందరు, రాఘవమ్మకే పెత్తనం ఇచ్చి నందుకు శుభ్రంగా తల గొరిగింది, ప్రతిఫలం అనుభవించనీ అని కసి తీర్చుకున్న అసూయాపరులు బంధువర్గంలో వారు కొందరు. ఇలా ఎందరెందరో ఎన్ని రకాలుగానో ఇచ్చినవార్ని గూర్చి, పుచ్చుకున్న వార్ని గూర్చి, అపహరించివుండుననే అనుమానస్తు లనుగూర్చి పలువిధాలుగా ఆడిపోసుకున్నారు.

కార్చిచ్చులా క్షణంలో ఊరంతా వ్యాపించ డానికి కొన్ని ప్రబల కారణాలు లేకపోలేదు. పన్నీరు బుడ్డి తమది కాకపోవడమే ప్రథమ కారణం. ద్వితీయంగా అంత పెద్దరాబడివున్న పలుకుబడిగల నాయుడుగార్కి ఒక్క పన్నీరుబుడ్డి కొరత కావడం. తృతీయంగా రాఘవమ్మ పెళ్లింటో శాసీగలా పనులు చేయడం

...మట్టుకు అమ్మలక్కలు అంతగా ఊం వాడా ఏకమై యేట్లుగా ఏ కరువు పెట్టడం దేనికి అనుకుంది అన్నపూర్ణమ్మ. సెక్షన్ 144 అమలులో పెడితే బాగుండుననిపించింది. కాకుల్లాంటి లోకుల ప్రసంగాలను, తనబోటిది అంతగా పట్టించుకో వడం వ్యర్థమని తనలో తను తమాయించుకుంది. కాని తన యింటికి నాల్గో యింట్లోవున్న కొత్తగా కాపురం బెట్టిన కాత్యాయినిమీదికి మనసు మళ్లింది. ఆమె ఎలాంటిదో తనెలాంటిదో ఒకరి కొకరి కెంత అన్యోన్యత లేకపోతే ఈ పెళ్లి ఖర్చులో మళ్ళీ ఆ ఖర్చెందుకని సరిపుచ్చుకొని బదులు తెచ్చుకుంది. అంతే అంతవరకు అతిసమంజసంగానే వుంది మరి యిప్పుడో పోగొట్టుకున్నాక ఆమె మట్టుకు అందరి రికి మల్లే ఆడిపోసుకోకపోయినా బాధ పడకుండా వుంటుందా. చటుక్కునలేచి ఒక్కసారి ఆమెతో జరిగినవిషయము అంతా చక్కజెప్పివస్తే మర్యాదగా కూడా వుంటుందని ఆయనగారు కూడా చెప్పారు అని చెదిరిన ముంగురులు సవరించు కుంటుండగానే ప్రత్యక్షమైంది కాత్యాయిని

'ఏమ్మా నువ్వేవచ్చావా నేనిప్పుడు నీ వద్దకే బయల్దేరబోతున్నాను' చేతులు నలుపుకుంటూ, 'చూశావా ఎంత పని జరిగిందో కలలో కూడా అనుకో లేదు ఇలా జరుగుతుందని' అని నీళ్ళు నములుతూ కూర్చుండిపోయింది అన్నపూర్ణమ్మ

'సరేం ఫరవాలేదు పిన్నిగారూ! మీరేం బెంగ బెట్టుకోవద్దు అందుకే ఆ వార్త అటు చెవిన పడ గానే ఇటు మీరెంత అధైర్యపడుతున్నారో అని వచ్చే శాను. వస్తువు మనకు దక్కేయోగంవుంటే దక్కు తుంది. లేకపోతేపోతుంది. అది ఎవరి దగ్గర జరుగు తేనేం. అంతా విధి విలాసం ' అంది ఎంతో ఓర్పుతో ఓదారుస్తూ.



"ఇలా అవుతుందనే గొడుగు నాచేతికి యిమ్మనిచెప్తే విన్నారామరి ...?"

యిస్. రంగారావు (పాలకొండ)

'నీదెంత విశాలహృదయం కాత్యాయినీ! ఇలా ఎవరనగలరు చెప్పు? నీవంత మాటన్నావంటే నాకదే వెయ్యి ఏనుగుల బలం! నీ ఋణం ఎన్నటికీ వుంచు కోను' ఏదో ఆలోచిస్తూ, 'చామనచాయగా పొడుగ్గా ఒకావిడ వచ్చిందే పెళ్లికి, రాఘవమ్మ అని—వరసకి మరదలు—ఆవిడ మీదే అనుమానంగా వుంది అదేదో తేలగానే నీ వస్తువు నీకు ముట్టజెబుతాను నీ మేలు ఈ జన్మలో మరిచిపోలేను కాత్యాయినీ

'అదుగో మళ్లీ ఆ మాటే అనకండి. నేనే ఎక్కడైనా పారేసుకుంటే మిమ్మల్ని చేయించిపెట్టమని కోర తానా. మీరు చేయిస్తారా? ఇలాంటి సంఘటనలు జీవితంలో సకృత్తుగా జరుగుతుంటవి. అందుకు గాను ఇంతవరకు ఏపుగా ఎదిగిన మన స్నేహలత ఏవిధంగానూ వాడనీయరాదు ఇదే నే మనస్ఫూర్తిగా కోరేది. తెలిసిందా వెళ్లొస్తా పిన్నిగారూ' అంటూ పెద్ద తత్త్వవేత్తలా తరలిపోయింది

"ఎంత సమ దృష్టి!" అచ్చెరు వందింది కాత్యాయిని చాలా మంచిదని, తనకు బాగా తెలుసు. కాని తన చెవులను తానే నమ్మలేకపోయింది. కాత్యాయిని ఇ..ం త....మ...ం...చి...దా ఎంత నిరుపమాన గుణ సంపద. నిజంగా సంపదంటే అదే. అదే ముమ్మాటికి వ్యక్తి జీవితాన్ని వెన్నంటివచ్చే శాశ్వత సంపద.

* * *

గాఢ సుషుప్తి జగత్తునంతా ఆయస్కాంతంలా ఆకర్షిస్తోంది కిటికీగుండా నూతన వధువులా తొంగి తొంగి చూస్తున్నాడు నింగినున్న నిశాచరుడు. తలిదండ్రు లిరువురి మధ్య ప్రశాంతంగా పవ్వళించివుంది ప్రమిల. తొలగిన దుప్పటిని సవరించుకుని ఒత్తిగిలి పరుండడం గమనించి 'అన్నపూర్ణా' అని అతి మృదువుగా పిలిచారు నాయుడు గారు. ఇంచుక చలించి వారికి కూడ నిదురపట్టలేదని గమనించి 'ఆ' అన్నది హీనస్వరంతో

'అసలు పన్నీరుబుడ్డి పెళ్లింట్లోకి ఎప్పుడు తీసుకువెళ్లింది. ఎవరెవరు వాడింది నీకు గుర్తున్న మట్టుకు వివరించి చెప్పు' డిటెక్టివ్‌లా యోచిస్తూ.'

'పెళ్లంతా జరిగిపోయింది' నిదానంగాలేచి కూర్చుని తలపంకిస్తూ

'శోభనపుగది శృంగారమంతా జరిగిపోయింది.'

'ఊ. ఐతే, ఎవరు పూనుకుంది'

'ఇంకెవరు రాఘవమ్మే'

'ఆ ...'

'ఆ పనంతా తానే స్వయంగా చూస్తానని ఉత్సాహంగా వుర్రూతలూగిందండీ'

'ఊ . ఊ . చెప్పు ఆ తరువాత' ఆత్రుతతో

'అన్ని రకాల మిటాయిలు పువ్వులు'

'అబ్బ! గది అలంకరణకాదే నాకు కావలసింది' చిరునవ్వుతో 'సరే బాగుంది చెప్పనివ్వండీ పూర్తిగా. బల్లమీద మిఠాయిలు, తమలపాకుల పళ్లెంతో బాటు కుంకుమభరిణ గంధపు గిన్నె, సెంటు బుడ్డీ, పన్నీరుబుడ్డివున్న ప్లేటు కూడ పెట్టి

వుంచింది. అమ్మాయిని చిట్ట చివరకు గదిలోకి పంపి గడియవేసి వచ్చింది ఆవిడే అంతే ఆ తెల్ల వారిబండికే అందరితోపాటు తనూ వెళ్ళిపోయిందిగా అందర్నీ సాగనంపి సర్దుకుందామంటే అది తప్ప మిగతావన్నీ ఉన్నాయి అదేమి చోద్యమో!' తిరిగి ఎందులోనో నిమగ్నమై పోయింది.

## పోయిన పన్నెండుబండి

'ఎంత నేర్పరితనం' అచ్చెరువందారు నాయుడు గారు శర్విలకుని చౌరనైపుణ్యాన్ని అభినందించిన ధోరుదత్తుడిలా.

చటుక్కున 'ఏమండీ' చేయి వూపుతూ 'రేపు ఉదయం బండికి ఏలూరువెళ్ళి ఆవిడ్ని నయానో భయానో ఒప్పించి విడిపించి తెస్తాను.'

ఎలాగో 'ఊ' అనిపించింది అన్నపూర్ణమ్మ తీస్తాగా తడాఖా, చూపిస్తా నా చలాకీ, పట్టుకొస్తా



పన్నీరుబుడ్డి అంటూ అకస్మాత్తుగా ప్రయాణ మైంది

ముప్ఫయి వసంతాలు చూచిన రాఘవమ్మ వెండి చెమ్చాతో పుట్టింది కాకపోయినా అత్తవారింట్లో ఏ కొరతాలేదు పైగా భర్త అతి ఉత్తముడు భార్య చేస్తూన్న పనికి పరాభవమంతా తానే అనుభవిస్తుంటాడు ఆమెకు బదులుగా నెలకి కనీసం మూడు వందలైనా ఉంటుందీతని ఆర్జన పైగా ముగ్గురే పిల్లలు ఇక తనకేలోటని ఈ వృత్తి ప్రారంభించింది అది కేవలం ఆమె కొక హాబీ అయిపోయింది ప్రతి పెళ్ళిలోను తగుదునమ్మా అఒ తయారవుతుంది ముందుగానే తను చేస్తూన్న పని దోహదంగా మాట నేర్పరితనం బాగావుంది మొన్న ప్లీడర్ గారింట్లో వెండి పౌడర్ డబ్బా ఆవిడ తీసిందనే తేలిందిగా కలెక్టర్ గారింట్లో కాటుక్కాయి చక్కా పట్టుకుపోయింది సీతమ్మగారింట్లో వారసాలకువచ్చి, సరిగంచు సిల్కు చీర లాగేసింది ఇంకెన్నిచేస్తే తృప్తి ఉంటుంది సరే తనకు మట్టుకేమంత దగ్గరని తన వేలు విడిచిన మేనమావ కోడలి చెల్లెలి ఆడ బడుచుకదా! ముందుగానేవచ్చి పెత్తనమంతా పైన వేసుకుని చివరకిదా తనకు చేసిన ప్రత్యుపకారం! ఇత్యాది ఆలోచనల్తో వేడెక్కిన అన్నపూర్ణమ్మ మదితోబాటు మార్తాండుడు చండప్రచండంగా నడి నెత్తిన తాండవ మాడుతున్నాడు ఇల్లు చేరుకుని రిక్షావాడి చేతిలో డబ్బులు పడేసి చేతి సంచితో ఆ యాస పడుతూ తలుపు తట్టింది

రాఘవమ్మ ఆశ్చర్యపోతూ

'రండి రండి లోపలకు ఏమిటి వదినా యిలా వచ్చేశారు ఒక కార్డు ముక్క వ్రాస్తే ఆయన స్టేషన్‌కు వచ్చేవారుగా 'కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళు తేవే నా తో పా టు నువ్వూ నిల్చుండిపోతావే, పనిగత్తెను పురమాయించింది

నిట్టూరుస్తూ, కుప్పలా కుర్చీలో కూర్చుంటూ 'నేనేమీ నీ ఆతిధ్యం పొందడానికి రాలేదు నీ వింత వరకు చేసిన సపర్యచాలు!' కడిగింది

"అదేమిటి వదినా నేనేం చేశాను ఎందుకలా అనుకుంటున్నారు అసలేం జరిగిందో చెప్పండి'

"ఓసి నీ మచ్చు మాసిపోను! ఎంత నంగనాచివే నా కళ్ళల్లోనే దుమ్ముజల్లుతున్నావే మారు మాట్లాడకుండా మర్యాదగా పన్నీరుబుడ్డితెచ్చి నా కప్పగించు"లేచి గంభీరంగా నుంచుంది

'ఆనాడురాత్రి గదిలో అన్నిటితోబాటు అదీ పెట్టేసి ఇవతల కొచ్చేశాను అంతే అందరితో కలిసి నేనూ చక్కా వచ్చాను ఇదివరకందరూ కలిసి నా కంటగట్టిన బిరుదు పర్యవసానం నీవిలా నూటిగా నన్నడుగుతున్నావు!'

'నీవు తప్పితే ఇంకెవరూ ఈ పనిచేసి ఉండరు ఆ టైమ్‌లో పనివాళ్ళు కూడ ఇంటలేరు' ప్లీడర్‌లా పల్కింది

'ఇది మరీ బాగుంది పాపాలకు భైరవుడిలా నేనే దొరికానన్నమాట నీకు' రోషంతో అన్నది

'అధిక ప్రసంగంమాని పన్నీరుబుడ్డి త్వరగా తెచ్చియివ్వు బండి టైమ్ అయింది' ప్రసంగం పరాకాష్ఠనందింది


'వదినా!' అరిచింది

లోపలికి పోయింది

దొంగని దొంగ అంటే ఏ దొంగ అవునంటాడు? ఇంతే యిదే దీనికి తగిన మందు తన పాచిక పారిందని సంతోషపడ్డది రాఘవమ్మ కొన్ని స్నోబుడ్లు, పౌడరుడబ్బాలతో బయటికివచ్చింది మధ్యనున్న బల్ల మీదవుంచి 'ఇవిగో ఇవి నేను నిర్మల దగ్గర చూచి బాగున్నవని వాడి చూద్దామని తీసుకొచ్చాను ఇంతే ఇక నన్నేమి చేసినా సరే నే నింకొక వస్తువు ముట్టుకోలేదు

'ఆ ఆ ఎంతపని చేశావు కొత్త పెళ్లికూతురుకదా అని ఖరీదుగల టాయిలెట్ సామాన్లన్నీ కొనియిచ్చి పంపుతే అయ్యో అది నోరు తెరిచి ఎవర్నడుగుతుంది అసలే కొత్త అందులో పల్లె మారిన సిగ్గు ఎంత పాడుపని చేశావు' అని చెడామడా తిట్టి, చీదరించుకుని పట్టలేనంత ఆగ్రహంతో రొప్పుతూ రోజుతూ ఇంటికొచ్చిపడ్డది.

* * *


కడుపునొప్పి జాగ్రత!

దాన్ని అలక్ష్యం చేయకండి. అశ్రద్ధచేశారా, పులి తేపులు, జీర్ణకోశ వ్రణాలు, అజీర్ణం లేక కడుపు ఉబ్బరం మొదలగు తీవ్రతర ఉదరవ్యాధులకు అది దారితీస్తుంది

ఆసిడోమ్యాగ్ టాబ్లెట్ నొప్పులను ఆపి, గుణపరచి, లోపలి వ్రణాలను మాన్పును. అది జీర్ణశక్తిని సయితం చక్కబరచును.

ఆసిడోమ్యాగ్ టాబ్లెట్టులు
(ACIDOMAG)
ఒక్కసీసా ఎప్పుడూ అందుబాటులో ఉంచుకొనండి

MA C. Margarets Pharma-Labs.
40 SAN THOME HIGH ROAD, MADRAS 28.

EP

పెద్ద కెమిస్టు లందరి వద్ద లభించును.

# పోయిన పన్నీరుబుడ్డి

నాయుడుగారు బిజినెస్ పనిమీద పొరుగూరు వెళ్లారు రెండు మూడు రోజులకిగానీ తిరిగిరారు ఈలోగా ఆయనకు వచ్చిన ఉత్తరాలు మాగజీన్ను కట్ట కట్టగానే టేబుల్‌మీద బరువుగా ఆయన రాక కోసం నిరీక్షిస్తున్నై అన్నపూర్ణమ్మ అవేమీ పట్టించుకునే స్థితిలోలేదు శారీరకంగా స్వస్థతఉన్నా మానసికంగా అది కోల్పోయి ఎవరితోనూ కలియక ఇంత వండుకొని పిల్లకు పెట్టుకుని తనొక ముద్ద తింటూ కాలం గడుపుతుంది పుట్టినది మొదలు ఎడబాయని పెద్దమ్మాయి దూరమైంది కాక యిదొక కలత ఆమెను కెలికినట్టయింది పైగా ఏలూరువెళ్ళి వృధాగా నోరు ఖాళీ చేసుకుని ఐన వాళ్ళతో వెరితి పడ్డది ఇవన్నిటిని ఒక ప్రక్కకు జేర్చి తూకంవేస్తే కాత్యాయిని తన పట్ల వర్తించిన వైఖరి వైపే ముల్లు వంగి చూపుతుంది

నాయుడుగారు వూరునుండి రానే వచ్చారు తన పనులన్నీ పూర్తి చేసుకుని ఒక ఉత్తరం మాత్రం ఆత్రంగాతీసి గట్టిగా చదువనారంభించారు

హైదరాబాదు,
20—2—61

మ మామగార్కి

చి నిర్మల కులాసాగానే కాలం గడుపుతోంది నేను ఈరోజే కాంపునుండి తిరిగి వచ్చాను మీకిది వరలో నే వ్రాద్దామంటే తీరిక చిక్కలేదు ముఖ్యంగా యిప్పుడు వ్రాయడానికి కారణం వివాహానంతరం ఆచార యుక్తంగా వదినావాళ్ళ మీ పన్నీరుబుడ్డి తీసుకు వచ్చారట మీరిపాటికే ఎవరు తీశారో అన్న సందిగ్ధావస్థలో ఉండివుంటారు నాకు కాంపుకు వెళ్లి రావడంలో బొత్తిగా తీరుబడి లేనందున ఆలస్యంగా తెల్పడమైంది ఈ విషయం పని తొందరలో చి నిర్మలకు కూడా చెప్పలేకపోయాను క్షమించండి

ఇట్లు,
మీ అల్లుడు

తన వేలితోనే తన కన్ను పొడుచుకున్నట్టయింది 'భలే పని చేశారే వియ్యాలవారు' మబ్బు విడిన చంద్రునిలా అయింది అన్నపూర్ణమ్మ ముఖము

'సరే జరిగిందేదో జరిగింది కొత్త పన్నీరు బు ఒకటి చేయించి వాళ్లకి పంపి అది కాస్తా తెప్పించి కాత్యాయినికిచ్చేవేలైనంత త్వరలో ఇచ్చేదాం' భర్తను పురిగొల్పింది

చివరకు నాయుడుగారికి పన్నీరుబుడ్డి కొనడం తప్పలేదు సరికదా లేని కొరత కొరతగానే ఉండిపోయింది ★

---

ఉపాధ్యాయుడు — ఒరేయి రంగా, శ్రీరామచంద్రుడు అరణ్యావాసం ఎందుకు చేయవలసి వచ్చిందిరా?

రంగా-వాల్మీకి, శ్రీరాముడు పుట్టకముందే రామాయణం వ్రాసినందుకు సార్.

ఆకేపాటి కుసుమోహన్ రెడ్డి (కడప)


మీకిష్టమైన నూనెల్లోనానబెట్టుడు
కాశ్మీర్-కుసుం
కేశములను పెరిగించును అకాలనెరసువరాన్నును.
చర్మము ఉపద్రవములకు
సాంటలక్స్ మలాము
చర్మము అపాయములకు
"క్షౌద్ర" శ్రేష్ఠమైన ఊదువత్తులు, సువాసనలు & ఫ్లవర్ డస్ట్ పౌడరులకు
నంజనగూడు పండ్లపొడి & అపూర్వ ఔషధములు ●●
నకిలీ జాగ్రత్త
నక జక గూడు ఔషధములకు ఒక టవునకు ఒ సాకిస్టును ఆహ్వానించెదము.



సుఖజీవిత సేవ
భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల పాటి లేని కీర్తికి ఒక తార్కాణము.
"మేల్ మాయిల్ మందు"
ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి
ధియాంకిరి ఎని మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహా నివారణ నూనె, లేహ్యము
డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
6/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.

కుటుంబంలోని
ప్రతి ఒక్కరికీ చాలా మంచిది



క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా వాడతగినది మార్గో సబ్బుకు విశేషంగా వచ్చే నురగ చర్మ రంధ్రాలలోనికి పోయి చర్మాన్ని అన్ని దోషాలనుంచి శుభ్రపరచగలదు ఉత్పత్తి చేసేటప్పుడు ప్రతి ఘట్టంలోను పరీక్ష చేయబడిన మార్గో సబ్బు మిమ్ము మరింత పరిశుభ్రంగా, రోజంతా ఉత్సాహంగాను వుంచగలదు




మార్గో సబ్బు
కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు
(ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.)
CHC-14 TEL

ఏజెన్సీకి, టాక్సులు మినహా, చిల్లర ధర 60 న పై. లు.
దక్షిణఇండియా ఆఫీసు 8/149 బ్రాడ్వే మద్రాసు-1.